


# విద్యా వ్యవస్థను మరింత అభివృద్ధి చేయాలి

■ విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించాలి ■ వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
■ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ■ ఆదిలాబాద్ జిల్లాలో పలు పాఠశాలల సందర్శన


ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 7 డిసెంబర్ 2024 | ■ 11 పేజీలు




బాల శాస్త్రవేత్తలు అద్భుతాలు సృష్టించాలి



# సాంకేతిక సౌరభం

## సర్కారు బడులు కార్పొరేట్ విద్యా సంస్థలతో పోటీ పడుతున్నాయి

■ ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో అట్టహాసంగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం
■ హాజరైన ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మబొజ్జు పటేల్, ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..
■ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలి
■ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, పాయల్ శంకర్
■ ఆకట్టుకున్న ప్రదర్శనలు ■ సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందాలన్న వక్తలు
■ ప్రదర్శనలను తిలకించిన ఎమ్మెల్యేలు ■ భారీగా తరలివచ్చిన విద్యార్థులు

### సీఎం కృషితోనే విద్యారంగ అభివృద్ధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వల్లే ప్రభుత్వ విద్యారంగం గణనీయంగా అభివృద్ధి చెందుతోందని, రూ. కోట్లాది వెచ్చించి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వం విద్యరంగం అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

### భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి రాష్ట్రీయ వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ప్రదర్శనకు జిల్లా సైన్స్ అధికారులు, విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాన్వెంట్ హై స్కూల్లో విద్యార్థులు అనేక ప్రాజెక్టులను తయారుచేసి, ఆలోచింపజేసే విధంగా రూపొందించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షి షా, ఆదిలాబాద్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పాయల శంకర్, బొజ్జు పటేల్, రాష్ట్రీయ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వాహకులు, డీఈవో ప్రణీత, విద్యార్థులు హాజరయ్యారు. నిర్మల్ జిల్లాలో కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ, జిల్లా విద్యా శాఖ అధికారి రామారావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మరో పక్క మొదటి రోజు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను చూసేందుకు పాఠశాలల నుంచి వందలాది మంది విద్యార్థులు తరలివచ్చారు.

10లో



## ధాన్యం కొనుగోళ్లు
# వేగవంతం చేయాలి

■ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి
■ వర్షం వచ్చే సూచనలు ఉండడంతో ధాన్యం తడవ కుండా చూడాలి
■ అధికారులకు కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆదేశం..

రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం చింతలమానేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలన్నారు.

## పోలీస్ కంట్రోల్ డబ్బానే
# వారి నివాసం

కొందరి జీవన విధానాన్ని చూస్తే ఇంత దయనీయంగా బతుకుతారా అనిపిస్తుంది. బైంసా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ ని కంట్రోల్ చేయడానికి పోలీసులు ఉండే కంట్రోల్ డబ్బా పాతబడడంతో అందులో ఇద్దరు మానసిక రోగులు ఉంటున్నారు. కంట్రోల్ డబ్బానే వారికి ఇల్లయింది. దారిన వచ్చిన పోయేవారు వారికి ఆహారాన్ని అందిస్తున్నారు.





# కాగజ్‌నగర్ డివిజన్‌లో రెండు పులులు

■ రాష్ట్ర పీసీసీఎఫ్ చీఫ్ ఆర్ఎమ్ దోబ్రియాల్ వెల్లడి..
■ పులుల సంరక్షణపై అటవీశాఖ సిబ్బందితో ప్రత్యేక సమావేశం

కాగజ్‌నగర్ డివిజన్‌లో రెండు పులులు తిరుగుతున్నాయని తెలంగాణ పీసీసీఎఫ్ చీఫ్ దోబ్రియాల్ అన్నారు. శుక్రవారం తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని సిర్పూర్(టి) మండలం హుడ్కిలి, జక్కాపూర్, మాకిడిలో పులలు సంరక్షణ, మనుషుల ప్రాణరక్షణ అంశాలపై మహారాష్ట ప్రభుత్వం, అటవీ అధికారులు అనుసరిస్తున్నవిధానాలపై సమావేశం నిర్వహించారు.

## ఈఎస్ఐ ఆసుపత్రిని సందర్శించిన
# డిప్యూటీ డెరెక్టర్స్ బృందం
శిథిలావస్థకు చేరిన భవనంపై ఆధ్యాయనం



## విధులకు టీచర్ ఎగనామం..
# ప్రైవేట్ వ్యక్తితో పాఠాలు
ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసిన ఐటీడీఏ పీఓ



## ఉమ్మడి జిల్లాలో
# అంబేద్కర్‌కు ఘన నివాళి



## జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు

# వేగవంతం చేయాలి

- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి
- ధాన్యం తడవ కుండా చూయాలి
- కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే..

**చింతలమానేపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని చింతలమానేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కోరారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్టు చెప్పారు. సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిలువ చేసే సంచులపై వేరువేరు గుర్తులు ఉంచాలన్నారు. రైతులు తాలు, దుమ్ము, తేమ శాతం లేకుండా పూర్తిగా ఎండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించినట్టు చెప్పారు. గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, నిర్ణీత సమయంలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వివిధ పనులను నిమిత్తం వచ్చే వారి పట్ల గౌరవంగా మెలగాలని, దరఖాస్తులను నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని రవీంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని దళారీలకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి బిక్కు, సహకార రిజిస్ట్రార్ రబ్బాని, తహసీల్దార్ మునవార్ షరీఫ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్ పాల్గొన్నారు.



## నేడు పోలీసుల ఆధ్వర్యంలో

# ప్రజావిజయోత్సవాలు

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం



**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనె 7న ఆదిలాబాద్ పోలీస్ హెడ్ కోటర్స్‌లో భారీ ఎత్తున ఏర్పాటు చేయనున్న విజయోత్సవ సంబరాలలో ప్రజలు ప్రజాప్రతినిధులు పుర ప్రముఖులు యువత పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలలో పాల్గొనాలని పేర్కొన్నారు. సంవత్సరంలో జరిగిన ప్రజాహిత కార్యక్రమాలు, మాదకద్రవ్యాల కళాశాలలలో విద్యా సంస్థలలో చేసిన అవగాహన కార్యక్రమాలు, సైబర్ పై ప్రజలలో చైతన్య పరిచిన కార్యక్రమాలపై, పోలీసులు వినియో గించే అత్యధిక ఆయుధాలపై, వరదలు ఆపత్కాల సమయాలలో జిల్లా విపత్తు నిర్వహణ బృందం చేయు విధులు, బాంబు స్క్వాడ్, డాగ్స్ బృందం చే ప్రత్యేక ప్రదర్శ నలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా పోలీసులు ఆధ్వ ర్యంలో నిర్వహించబడుతున్న బ్యాండ్ బృందంచే ప్రత్యేక ప్రదర్శన, కళాబృందం ద్వారా చైతన్య పరిచయ కార్యక్రమాలు, పోలీస్ స్టేషన్ల నిర్వాహనపై ప్రజలకు అవ గాహన కల్పించేలా ప్రత్యేక స్టాల్ ఏర్పాటు, చేతివేళ్ల నిపుణుల బృందం, పోలీసుల వినియోగించే వివిధ రకాల వాహనాల ప్రదర్శనలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ స్టేషన్‌ను, పోలీసులను సంప్రదించానే ఉద్దేశ్యంతో ప్రజలలో అవగాహన కల్పించే విధంగా ప్రత్యేకంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజాపాలన సంబరాలలో జిల్లా పోలీసు వ్యవస్థ తరపున జరిగిన కార్యక్రమాలపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని ప్రజా పాలన పోలీసు వ్యవస్థ తరపున నిర్వహించే విజయోత్సవాలకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు.

# విద్యార్థుల పట్ల ఒత్తిడి పెంచొద్దు



## జిల్లా ఇంటర్మీడియట్ పర్యవేక్షణ అధికారి పరశురాం

**ఖానాపూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన సంబంధమైన ప్రణాళికతో బోధనలు చేయాలి కానీ, విద్యార్థుల పై పరీక్షల ఒత్తిడిలు పెంచొద్దని జిల్లా ఇంటర్మీడియట్ పర్యవేక్షణ అధికారి (డీఐఈఓ) పరశురాం అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ కళాశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మైనార్టీ కళాశాలలో అడ్మిషన్ రికార్డులను పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఒత్తిడిలు లేకుండా రాష్ట్రంలో ప్రథమ స్థానం ప్రతిభ కనుబరించాలని అధ్యాపకులతో అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ యం.సత్యం, కళాశాల కో ఆర్డినేటర్ సలీం, హైస్కూల్ కో ఆర్డినేటర్ సంఘం రమేష్, అధ్యాపకులు వీరు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జీ కృష్ణకు సన్మానం

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రానికి శక్తి అభియాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జాతీయ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్, ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణ అల్లావారును శుక్రవారం నూతనంగా ఎన్నికైన జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఆయనను సన్మానించారు. అనంతరం ఆయన రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పూర్తి సహకారం అందించి వారి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. ఇందులో భాగంగా ఆ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహవంతులైన వారిని గుర్తించి పార్టీ అధిష్టానంతో మాట్లాడి టికెట్లు కూడా ఇప్పించే ప్రయత్నం చేస్తానని భరోసా కల్పించారు. సన్మానించిన వారిలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ గౌడ్, యువజన కాంగ్రెస్ స్టేట్ సెక్రెటరీ శాంతన్ రావు, యువజన కాంగ్రెస్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సమర నరసింహారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు హర్ఫాత్ ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్య క్షుడు సామ రూపేష్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ సుగత్ కుమార్,జైనథ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాకేష్,తలమడుగు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయి కిరణ్ సన్మానించారు.



## ధన్నూర్ (బి)పాఠశాలను

# సందర్శించిన ఎంఈఓ



**బోథ్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** మండలంలోని ధన్నూర్ (బి) ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మండల విద్యాధికారి కుమ్మరి పోశెట్టి సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి ఆహ్లాదకరంగా ఉందన్నారు. తరగతి గది భోధనను, ప్రార్థన విధానం, రోజు వారి కృత్యములు పరిశీలించి అభినందించారు. విద్యార్థులకు రాగి జావా పంపిణిని, మధ్యాహ్న భోజన పథక మరియు పాఠశాలకు సంబదించిన రికార్డులను పరిశీలించారు. పాఠశాల సిబ్బంది ఎంఈవో ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ ఉపాధ్యాయులు సవిత, స్వప్న, ప్రశాంత్, సారిక పాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ

# సాధనకు కృషి చేయాలి

## ఎమ్మెల్యే పాయల్, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చౌక్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహోన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులాలు, మతాలు ఉన్నటువంటి భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన ఆశలకు అనుగుణంగా మనందరం ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్ ఇచ్చిన బోధనలు, ఆలోచనలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం అర్హులైన ప్రజలందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞా కుమార్, వివిధ దళిత, రాజకీయ, కుల సంఘాల నాయకులు, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రధాన మండలాల్లో రాజకీయ, కుల,దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.






# ఉత్తమ విద్యే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలలి
- విద్యార్థులకు ఇంగ్లీష్ మాధ్యమంలో బోధించలి
- ఆదిలాబాద్ పలు పాఠశాలను పరిశీలించిన రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి




**ఉట్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

యాపల్ గూడ జిల్లా మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల బెస్ట్ స్కూల్ అని ప్రశంసించిన విద్యా కమిషన్ ఛైర్మెన్ ఆకు నూరి మురళీ అన్నారు. జిల్లాలోని పలు విద్యా సంస్థలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ తెలంగాణా రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మెన్ ఆకు నూరి మురళీ, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తాలతో కలసి శుక్రవారం ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ లో విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో అభిప్రాయ సేకరణ జిల్లా కేంద్రంలోని ఎంపీపీఎస్ యాపల్‌గూడలోని కిచెన్ గార్డెన్‌తో పూర్తి సంతృప్తి హ్యాండ్ వాష్ ఉత్తమ అభ్యాసం, తరగతిగది - విద్యార్థుల పఠన పరిశీలన, స్కూల్ టీచర్స్ టీమ్ వర్క్ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. మేడిగూడ (కె) ప్రాథమిక పాఠశాలను సందర్శించి వంటగది షెడ్, వంట మెనూ రవలడిన బకాయిల పై ఆరా, 5వ తరగతి ప్రాథమిక తరగతి విద్యార్థులతో సంభాషించారు. ప్రాథమిక పాఠశాల లో ఆంగ్ల మాధ్యమాన్ని ఎందుకు అమలు చేయడం లేదని అడిగారు వాటిని అమలు చేయాలని సూచించారు. సందర్శనలో పలాయి తండా వద్ద విద్యార్థుల హాజరు రిజిష్టర్ తనిఖీ చేశారు. 5వ తరగతి విద్యార్థులతో సంభాషించి కిచెన్ షెడ్ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రాంగణంలో అంగన్‌వాడీ పాఠశాలను సందర్శించి అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్జుని గర్ల్స్ పాఠశాల స్థానిక ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, సమాజానికి నాన్ రెసిడెన్షియల్ పాఠశాలలు అవసరమా లేదా రెసిడెన్షియల్ పాఠశాలలు అవసరమా అని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో సంభాషించారు. పాఠశాల యొక్క మొత్తం ప్రాథమికాలను తనిఖీ, ఆహారం లేదా నాణ్యమైన విద్య పై తదితర అంశాలపై పరిశీలించారు. అనంతరం ఉట్నూర్ కేబి కాంప్లెక్స్‌లో విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో విద్యా వ్యవస్థలో అమలవుతున్న కార్యక్ర మాలు, విద్యా వ్యవస్థలో చేపట్టబోయే సంస్కరణల పై ఉపా ధ్యాయుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను విలీనం చేయాలని, బహు విషయ బహుళ బోధన ఉండకుండా తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలి, పాఠశాల విద్యను ఇంటర్మీడియెట్‌ను విలీనం చేయాలనీ, ఒక మండల్లోని అన్ని మేనేజ్మెంట్‌లో ఒకే సూపర్వైసింగ్ నడిచేలా చూడాలని, పాఠశాల విద్యా ఇంగ్లిష్ మాధ్యమంలో బోధించాలని, జిల్లాలో యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని, తదితర విష యాలపై అభిప్రాయాలను సేకరించారు. సమాజ నిర్మాణం లో విద్యావ్యవస్థను ఇప్పుడున్నదానికంటే ఇంకా పునాది బాగుచేస్తే అభివృధి పథంలో ముందుకు వెళుతుందని ఆన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైబల్ వెల్ఫేర్ డిడి వసంత రావు జాదవ్ పాల్గొన్నారు.









## నియోజకవర్గ అభివృద్ధిపై

# చర్చకు మేము సిద్ధం

### కాంగ్రెస్ నేతలకు ఎమ్మెల్యే పాల్వాయి సవాల్



**కాగజ్‌నగర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ సర్సిల్క్‌లోని ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అవాకులు చివాకులు పేలడం మాని ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారిస్తే బాగుంటుందని హితవు పలికారు. మంత్రి సీతక్క రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం సరైనదేనని, ఒక అమ్మాయి వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజినింగ్ తో నిమ్స్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు కానీ చనిపోయిన తర్వాత కానీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించక పోవడం దారుణమని తెలిపారు. రాజీనామా చేయాల్సిన బాధ్యత ఇన్చార్జి మంత్రి పైన ఉన్నదని తెలిపారు. అలాగే కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్సీ దండే విఠల్ తనని నియోజకవర్గంలో తిరగనీయమని తెలియజేయడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఈ ప్రాంత ప్రజల చేత ఎన్నుకోబడిన తనను నియోజకవర్గంలో తిరగనీయమంటే చూస్తూ ఊరుకోడానికి ఎవరూ సిద్ధంగా లేరని తెలిపారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, తేదీ, సమయం నిర్ణయిస్తే ఎక్కడికైనా రావడానికి సిద్ధమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పూర్తిగా కేంద్ర నిధుల ద్వారానే జరుగుతుందని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, శంకర్, దుగుంట రాజన్న పాల్గొన్నారు.

# అంకిత భావంతో విధులు నిర్వర్తించాలి





## జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు..

**ఆసిఫాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నూతనంగా భర్తీ అయిన పోలీస్ సిబ్బందికి అసిఫాబాద్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో 15 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి శారీరక దారుఢ్యం కోసం, మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా కోసం ఈ ట్రైనింగ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు మరియు వెహికల్ తనిఖీల్లో తీసుకోవలసిన, మెలకువలు నేర్చుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద డ్యూటీలు, వాహనాల ముమ్మర తనిఖీలు, ఇతర పోలీస్ సంబంధిత విధుల నిర్వహణకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని దశలవారీగా ప్రతి ఒక్క సిబ్బంది పూర్తి చేయవలసి ఉంటుందని తెలియజేశారు. మొదటి విడతలో భాగంగా 56 మంది శిక్షణ పొందుతున్నట్లు తెలియజేశారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఆర్ఎస్ఐలను నియమించినట్లు తెలియజేశారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడం ద్వారా మనం విజయం సాధించే అవకాశాలు ఎక్కువ ఉంటాయని తెలియజేశారు. పోలీస్ శాఖలో ఉద్యోగం అంటే అది ఎన్నో సవాళ్లతో కూడుకున్నది పోలీసులు ఎల్లప్పుడూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుం దన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాలపైన ప్రతివారం రోజుల తర్వాత పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. శిక్షణ ద్వారా క్రమశిక్షణ మరింత మెరుగుపడుతుందని, ట్రైనింగ్‌ను ఉల్లాసంగా నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ పెద్దన్న, ఆర్.ఐ ఎంటిఓ అంజన్న, ఆర్ఎస్ఐలు కిరణ్, సందీప్, రాజేష్, లవన్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



**గుడిహత్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మాన్కపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఉట్నూర్ నుండి ఆదిలాబాద్ వెళ్తున్నా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గమనించి తన కారును అపి, ఆటోలో ఇరుక్కు పోయిన వ్యక్తిని బయటికి తీయడానికి స్వయంగా ఎమ్మెల్యేనే సహాయక చర్యలు చేపట్టారు. 108 అంబులెన్సుకు సమాచారం అందించి క్షతగాత్రుడుని మెరుగైన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి, మానవత్వం చాటుకున్నారు.

# సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే సమ్మె చేపడతామని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్ స్పష్టం చేశారు. తమ సేవలను క్రమబద్ధీకరించడంతోపాటు పే స్కేల్ అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేప ట్టారు. జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఉద్యోగులంతా తరలివచ్చి దీక్షలో కూర్చున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నినాదం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే రెగ్యులరైజ్ చేస్తామని, బేసిక్ పే అమలు చేసామని సీఎం హామీ ఇచ్చి ఇప్పుడు తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. గత కొన్ని నెలలుగా ముఖ్యమంత్రితో సహా మంత్రులను అనేక సార్లు కలిసినా తమ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో ఆందోళన చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం నేతలు ప్రకాష్, పార్థసారథి వెంకటి, దేవదర్శన్, వినోద్ సురేందర్, రాజన్న, నరేష్ కేశవ్, ప్రవీణ్ సోమన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.





## బాల్ వివాహ్ ముక్త్ భారత్
# లక్ష్యాన్ని సాధించాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
బాల్ వివాహ్ లక్ష్యాన్ని సాధించాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి బుర్ల మహేష్ అన్నారు శుక్రవారం జిల్లాకేంద్రంలోని బాలల సంరక్షణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపిఓ. మాట్లాడుతూ రానున్న రోజులలో గ్రామాలలో బాల్య వివాహాలు జరగకుండా సిబ్బంది పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తద్వారా "బాల్ వివాహ్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సాధించాలని సిబ్బందికి సూచించారు. అవగాహన కార్యక్రమల్లో గ్రామస్థాయిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులందరినీ భాగస్వాములు చేయాలని అదేవిధంగా కుల పెద్దలు, గ్రామస్తులు, పురోహితులు, పూజా రులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, తప్పకుండా భాగస్వాములను చేసి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించి బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమని ,వివాహ కార్యక్రమంలో భాగస్వాములైన అందరి పైన చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని అవగహన కలిపించలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, చంద్రశేఖర్, జమున, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# పే స్కేల్ వర్తింపచేయాలి




**ఆసిఫాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు పేస్కేల్ వర్తింపచేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఈడెన్ గార్డెన్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ 317 జీవోతో ఎంతోమంది నష్టపోయారని అన్నారు. స్థానికతను కోల్పోయినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కాలయాపన చేయకుండా రిపోర్టును బహిర్గతం చేయాలని అన్నారు. హెల్త్ కార్డులు అందజేయాలని అన్నారు. సమావేశంలో యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు హరీష్ బాజీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
### రేంకల శ్రీనివాస్ యాదవ్



**కడెం, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రేంకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కడెం మండల కేంద్రంలోని శుక్రవారం హరిత రిసార్ట్‌లో ఈ సందర్భంగా మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఆన్లైన్ ఓటింగ్ ద్వారా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికైన సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికైన శ్రీనివాస్ యాదవ్‌ను జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# దేశానికి దిక్సూచి బాబాసాహెబ్ అంబేద్కర్
## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
తాడిత పీడిత ప్రజల హక్కులకై పోరాడిన జ్ఞాన యోధుడు డా.బి.ఆర్ అంబేద్కర్ అని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని పేర్కొన్నారు. అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు హక్కులను కల్పించారని, బడుగు బలహీన వర్గాల ప్రజలు నేడు స్వేచ్ఛ వాయువులను పీల్చుకుంటున్నారంటే దానికి కారణం అంబేద్కర్ అని అన్నారు. భౌతికంగా అంబేద్కర్ మన నుండి దూరమయ్యారని,కానీ అయన రాసిన రాజ్యాంగంలో నేటికి బతికే ఉన్నారని పేర్కొన్నారు.నేటి యువత డా. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ చూపిన పాలన అందిస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ప్రభాకర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు రాజ్యాంగ పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశదారు పట్టివేత



**కాగజ్‌నగర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్ర నుంచి కాగజ్‌నగర్ పట్టణానికి దేశిదారు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్ పై వస్తున్న కాగజ్ నగర్ పట్టణానికి చెందిన ఇమ్రాన్ నజీర్ బేగ్ ను తనిఖీ చేయగా అతని వద్ద 198 దేశిదారు బాటిల్లు లభించాయని, దేశిదారు బాటిల్లను,మోటార్ సైకిల్ ను స్వాధీన పరుచుకొని అతనిపై కేసు నమోదు చేసినట్టు కాగజ్‌నగర్ ఎక్సైజ్ సిఐ వి.రవి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా సమస్యలపై పోరాటం తప్పదు



సీపీఐ నాయకులు దేవవరం, రవికిరణ్

**లక్షెట్టిపేట, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రజా సమస్యలను పాలకులు, అధికారులు పరిష్కరించాలని, లేనిచో పోరాటం తప్పదని సీపీఐ మండల,పట్టణ కార్యదర్శులు మేదరి దేవవరం, రాచర్ల రవి కిరణ్‌లు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంతో పాటు మున్సిపాలిటీ లో పలు సమస్యలు తాండవిస్తున్నప్పటికీ పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పలు గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మున్సిపాలిటీ లో నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్, రోడ్డు వెడల్పు, డ్రైనేజ్, తాగునీరు సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అధికారులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నుల వసూళ్ల మీద ఉన్నటువంటి శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపై లేదన్నారు. పట్టణంలో మినీ స్టేడియం పేరుతో ప్రజా ధనం వృధా చేశారని ఆరోపించారు. చిరు వ్యాపారులకు అన్యాయం చేశారన్నారు. పలు గ్రామాలతో పాటు మున్సిపాలిటీలో కుక్కలు, కోతుల బెడదను నివారించకపోవడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని వెల్లడించారు. సీసీ కెమెరాలు పని చేయడం లేదని, అధికారులు సీసీ కెమెరాల పనితీరు గురించి అసలు పట్టించుకోవడం లేదన్నారు. అదే విధంగా బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పర ఆరోపణలతో ప్రజా సమస్యలను గాలి వదిలేశారని, నాయకులకు పదవులపై ఉన్నటువంటి ప్రేమ ప్రజా సేవపై లేదన్నారు. అదే విధంగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ మండల యూత్ సెక్రటరీ భాను చందర్, ఏఐటీయూసీ మండల ఉపాధ్యక్షుడు దుర్గం దేవయ్య పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

**ముథోల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశలను ఆదర్శం తీసుకోవాలని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం ముథోల్ మండల కేంద్రంలోని నయాబాద్ లోని పోలీస్ స్టేషన్ సమీపంలోని అంబెద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.భారత సమాజానికి, పాలనకు డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు అసమానమైనవి. ఆధునిక భారతదేశాన్ని రూపొందించడంలో అతను కీలక పాత్ర పోషించాడు



అతని వారసత్వం అతను చేసిన ముఖ్యమైన రచనలలో స్పష్టంగా కనిపిస్తుంది.కుల వివక్షను రూపుమాపడమే డాక్టర్ అంబేద్కర్ జీవితకాల లక్ష్యం. శాసన సంస్కరణలు, రచనలు సామాజిక ఉద్యమాల ద్వారా, అతను అందరికీ సమానత్వం మరియు గౌరవం కోసం వాదించాడు. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్ల ద్వారా నిశ్చయాత్మక చర్యను ప్రవేశపెట్టడానికి ఆయన చేసిన ప్రయత్నాలు సంచలనాత్మకమైనవి. అంబేద్కర్ భారత రాజ్యాంగం యొక్క ప్రధాన రూపశిల్పి, మరియు డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా, ఈ పత్రం సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం యొక్క విలువలను చాంపియన్‌గా ఉండేలా చూసుకున్నారు. ప్రాథమిక హక్కులు అట్టడుగు వర్గాలకు ప్రత్యేక రక్షణల కోసం అతని బలమైన న్యాయవాదం సమగ్ర సమాజం కోసం అతని లోతైన అవగాహన దృష్టిని చూపించింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాటివార్ రమేష్,మాజీ ఉప సర్పంచ్ మోహన్ యాదవ్,సుభాష్,బత్తీనోళ్ళ సాయినాథ్, తహసీల్దార్ శ్రీకాంత్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుని మృతి



**జన్నారం, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు, మండలంలోని ధర్మారం వాసి పూర్ణపు రాజారావు మాదిగ (55)శుక్రవారం మృతి చెందారు. కొంతకాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ, చికిత్స చేయించుకున్నప్పటికీ నయం కాకపోవడంతో మృతి చెందారు. మృతునికి భార్యతో పాటు ఓ కుమారుడు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేతలు సంతాపం వ్యక్తం చేశారు.

## బెల్లంపల్లిలో మామిడి కొనుగోలు కేంద్రం

**బెల్లంపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును మార్కెటింగ్ శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ షాబుద్దీన్ ఇవాళ ఆకస్మికంగా విజిట్ చేశారు. బెల్లంపల్లిలో ఈ సీజన్లో నే మామిడి పండ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. పట్టణంలోని వ్యవ సాయ మార్కెట్ యార్డులో నిర్మించిన మామిడి కొనుగోలు కేంద్రం షెడ్లను జిల్లా హార్టీ కల్చర్ అధికారి కె అనిత తో కలిసి పరిశీలించారు. మామిడిరైతులతో సమావేశమై, కొనుగోలుదారులతో ఏడీ చర్చించారు. ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్లో మామిడి పండ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తగిన సదు పాయాలు కల్పిస్తామన్నారు. ఆయన వెంట బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఎస్ భాస్కర్, బెల్లంపల్లి, నెన్నెల, మామిడిగట్టు, చెన్నూరు వేమనపల్లి, భీమిని కన్నెపల్లి తాండూర్ ప్రాంతాల మామిడి రైతులు, అమ్మకం దారులు పాల్గొన్నారు.





# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

## ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్

**మంచిర్యాల, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2025లో భాగంగా పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్ర మోహన్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, ఉట్నూర్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, శ్రద్ధా శుక్లా, మంచిర్యాల, బెల్లంపల్లి, ఆసిఫాబాద్ ఆర్.డి.ఓ.లు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, లోకేశ్వర్రావు, చెన్నూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి. చంద్రకళ, భైంసా ఆర్.డి.ఓ. లతో కలిసి ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ 01-01-2025 నాటికి 18 సం౹౹ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జాబితాలో రెండు / మూడు ఎపిక్ కార్డులు కలిగిన, చిరునామా మారిన, మరణించిన వారి వివరాలు మార్పులు, సవరణలు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే కుటుంబానికి సంబంధించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని, 18 సం౹౹లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకునేందుకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటుందని, ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాబితా నుండి తొలగింపులు, మరణించిన వారి వివరాలు తొలగించే సమయంలో నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, సంబంధిత ధృవపత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాబితాలో నూతన ఓటరు నమోదు, తొలగింపునకు సంబంధించి టాప్-20 పోలింగ్ కేంద్రాల వివరాలను పునఃపరిశీలించాలని, ఎపిక్ కార్డుల ప్రింట్ సంబంధిత అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫారం 6,7,8 ద్వారా అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను ఈ నెల 24వ తేదీ లోపు పరిష్కరించడం జరుగుతుందని, జనవరి 1, 2025న తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది 6వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ముసాయిదా జాబితా ప్రకారం 3 లక్షల 23 వేల 278 మంది పురుషులు, 3 లక్షల 29 వేల 924 మంది మహిళలు, 45 మంది ఇతరులు, 39 మంది ఎన్.ఆర్.ఐ., 684 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు 747 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. ఎస్.ఎస్.ఆర్. - 2025 కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు అంబేద్కర్



**సారంగాపూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** మండలంలోని అడెల్లి గ్రామంలో గురువారం అంబేద్కర్ వర్ధంతి జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. ఎస్సి ఎస్టి ప్రొటెక్షన్ మండల్ ప్రసిడెంట్ డ్రా.సాయన్న మాట్లాడుతూ..వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విలాస్ రావు, వినీత్, సాయన్న, రాము, గంగన్న, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

**కాగజ్‌నగర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** ఆధునిక భారత దేశ నిర్మాత, భారత రాజ్యాంగ పితామహుడు, విశ్వ జ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింత గూడలో ఉపాధ్యాయులు, విధ్యార్థులు మహనీయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ బాల్యంలో ఎన్నో అవమానాలు ఎదుర్కున్న చదువును ఆయుధంగా మలుచుకొని దేశ ప్రజలందరూ గర్వపడేలా రాజ్యాంగాన్ని మనకు అందించాడని కొనియాడారు. విధ్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బడుగు శ్రీనివాస్ , గులాబ్ రావు ,నరేందర్ రావు , పండరినాథ్ తాడే, మోహన్ దుర్గె, శారద తదితరు లు పాల్గొన్నారు.



# యువతి మృతికి కారకుడి అరెస్టు

**బెల్లంపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** ప్రేమ పేరుతో దళిత యువతి ని మోసం చేసి ఆమె మరణానికి కారకుడైన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు వివరాలను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ శుక్రవారం వెల్లడించారు. పట్టణంలోని హనుమాన్ బస్తీకి చెందిన జంగపల్లి సాయి స్నేహిత(23) ఈనెల 3 న ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. సదరు యువవతిని ప్రేమించి మోసం చేసి ఆపై వేధింపులకు పాల్పడినట్లు మృతురాలి తల్లిదండ్రులు బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆమేరకు యువతి మృతికి కారకుడైన మహమ్మద్ ఖాసిం బస్తీకి చెందిన ఈ దునూరి శ్రీనాథ్ ను అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్ గురించి కోర్టులో ప్రొడ్యూస్ చేయడం జరిగిందని ఏసిపి రవికుమార్ తెలిపారు.

## సదరం శిబిరాలను
# సద్వినియోగం చేసుకోవాలి

### గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 9వ తేదీ నుంచి సదరం శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. 9న మూగ/చెవిటి, 10న కంటి చూపు, 23న మానసిక వైకల్యం, 24న ఎముకలకు సంబంధించి శిబిరాలు ఉంటాయన్నారు. అభ్యర్థులు మొదట ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు చేసు కోవాలని, అనంతరం మీ-సేవా కేంద్రాల్లో స్లాట్బుక్ చేసుకుని పత్రలతో శిబిరాలకు హాజరుకావాలని కోరారు.

## 132/33 కేవీ సబ్ స్టేషన్
# పనులు వేగవంతం చేయాలి



**చింతలమానేపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు కొత్తగా నిర్మిస్తున్న 132/33 కేవీ సబ్ స్టేషన్ పనులను జనవరి నెలాఖరు నాటికి పూర్తి చేసేలా పనులు వేగవంతం చేయాలని ట్రాన్స్ కో ఎస్ఈ పీ. వెంకటేశ్వర రావు,టీఎస్ ఎన్పీడీసీఎల్ డీఈ నాగరాజు ఆదేశించారు.శుక్రవారం రవీంద్ర నగర్ సమీపంలోని చింతల పాటి వద్ద నిర్మిస్తున్న 132/33 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించారు.55 కోట్ల రూపాయల తో కౌ టాల,సిర్పూర్ టీ,బెజ్జూర్ ,చింతలమానేపల్లీ మండలల వినియోగ దారులకు నిరంతర సరఫరా చేయనున్నట్లు చెప్పారు.పనులను వేగంగా చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు.వారితో పాటు కౌటాల ఏడీఈ రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్‌లో బీసీ
# రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

**మంచిర్యాల, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని శుక్రవారం ఐబీ చౌర స్తా నుంచి లక్షెట్టిపేటలోని ఉత్కూరు చౌరస్తా వరకు సైకిల్ యాత్ర చేప ట్టారు. జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి బీసీల చిరకాల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. దేశ జనాభాలో 60 శాతం, రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారానికి ఆమడదూరంలో ఉన్నారన్నారు. 36 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయని, వెంటనే రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు భీమ్‌సేన్, నర్సయ్య, కోటేశ్వర్‌రావు, లింగయ్య, మనోహర్, రమేష్, బిక్షపతి, రాజేశ్వరి, పాల్గొన్నారు.

# టెన్త్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : జిసిడిఓ శకుంతల

**జైనూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** రాబోయే పదవ తరగతి పరీక్షలలో ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు విద్యార్థినీలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అసిఫాబాద్ జిసిడిఓ శకుంతల అన్నారు. ఆమె శుక్రవారంమండలంలోని రాసిమేట్ట పట్నపూర్ లో గల ఆశ్రమోన్నత బాలికల పాఠశాల ను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. తరగతి గదిలోని సందర్శించి విద్యార్థులకు విద్య బోధన విషయాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జీడీడిఓ మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రత తో చదివి రాబోవు పదవ తరగతి వార్షిక పరీక్షల్లో అందరు విద్యార్థిని లు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధినాచాలని అన్నారు, 10వ తరగతి విద్యార్థులకు సకాలంలో అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు కోరారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన భోజనం అందించాలని, వంటలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ మధ్య కాలంలో సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆమె అన్నారు. అనంతరం



వంటగది భోజనశాలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. కార్యక్రమంలో రాసిమెట్ట, పట్నాపూర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిత, అరుణ ఉపాధ్యాయులు, విద్యార్థినీలు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలశక్తి కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలి



## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

బాలశక్తి కార్యక్రమాన్ని నిరంతరం పకడ్బందీగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలశక్తి కార్యక్రమంపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి, అన్ని రకాల పరీక్షలను నిర్వహించాలన్నారు. విద్యార్థుల్లో వ్యాధులను గుర్తించినట్లయితే వాటికి సంబంధించి మందులను సిఫారసు చేయాలని అన్నారు. వ్యాధులను నిర్ధారించడమే కాకుండా, నివారణకు కోసం మందులు, పోషకాలను తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఆరోగ్య కార్డులను తయారుచేసి, తల్లిదండ్రులకు వారి ఆరోగ్య స్థితిగతులను వివరించాలన్నారు. ఇప్పటివరకు విద్యార్థులకు నిర్వహించిన రోగ నిర్ధారణ పరీక్షలు, అందించిన పోషకాలు, మందుల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆర్థిక అక్షరాస్యత మెరుగుపరిచేందుకుగాను బ్యాంకు అధికారులు క్షేత్రస్థాయిలో దశలవారీగా విద్యార్థులకు రోజువారి బ్యాంకు లావాదేవీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు రుణాలు, సైబర్ నేరాలపై పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని పాఠశాలలో విద్యార్థులకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం విషయాలపై అవగాహన కల్పించేలా వ్యాసరచన పోటీలను నిర్వహించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులచే నమూనా పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాలశక్తి కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించాలన్నారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ రామారావు, డిఎంహెచ్ఓ రాజేందర్, డిఆర్డిఓ విజయలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, విద్య, వైద్యారోగ్య అధికారులు, పాల్గొన్నారు.

### వీధి వ్యాపారులు తమకు కేటాయించిన

# ప్రదేశాలలోనే విక్రయాలు జరపాలి



**నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

పట్టణంలో వీధి వ్యాపారులు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని నిర్వహించుకుననే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కూరగాయలు పండ్లు, పూలు ఇతర వీధి వ్యాపారస్తులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వ్యాపారాన్ని నిర్వహించరాదన్నారు. పట్టణంలో పార్కింగ్ సమస్య అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, పార్కింగ్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. షాపింగ్ మాల్, ఇతర వ్యాపార సముదాయాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను నియంత్రించాలన్నారు. వెజ్, నాన్ వెజ్ వ్యాపారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాలు చేసుకోవాలని, చేపల మార్కెట్‌లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## యూత్ కాంగ్రెస్ నేతలను సన్మానించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు అహర్నిశలు కృషి చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూరు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇటీవల గెలుపొందిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆత్రం రాహుల్ దేవ్, ఉపాధ్యక్షుడు అరికిళ్ల పరమేశ్వర్ రావు ను శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ నాయకుడు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరేలా యూత్ కాంగ్రెస్ నాయకులు కీలక పాత్ర పోషించాలన్నారు.అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వెనుకబడిన వర్గాలకు న్యాయం

# చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

వెనుక బడిన కులాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎన్నడు లేని విధంగా కులగణన సర్వే చేపట్టిందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లు గుర్తింపును పేర్కొనే అంశంపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని పబ్లిక్ హియరింగ్ కు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.సబ్బండ వర్గాల ప్రజలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.వెనుకబడిన కులాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం బిసి కమిషన్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు.ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి అన్ని కులాలకు న్యాయం చేస్తామన్నారు.జనాభా దమాషా ప్రకారం అందరికి సమాన వాటా కల్పించి,బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు.వారితో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్,ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్,ఐఏఎస్ అధికారులు,అడిషనల్ కలెక్టర్, తదితరులు పాల్గొన్నారు.




# భావితరాలకు ఆదర్శప్రాయుడు అంబేద్కర్

## ఆర్జీయూకేటీ ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



**బాసర, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఆర్జీయూకేటీ బాసరలోని ఎస్సీఎస్టీ సెల్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొ.ఎ.గోవర్ధన్, ఐఐఎఫ్ టి మాజీ డైరెక్టర్ మురళీధర్శన్ తో కలిసి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్లర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడారు. నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని అభివర్ణించారు. నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. భారతీయ సమాజానికి, ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వ రంగాలలో అంబేద్కర్ చేసిన కృషి, అందించిన సేవలు శ్లాఘనీయమని కొనియాడారు. సాధికారత, సామాజిక చైతన్యానికి విద్య కీలకమని, దానికి అం బేద్కర్ నిదర్శనమన్నారు. విద్యావంతులుగా, మన విద్యార్థులు విద్యను పొందడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు విలువలతో కూడిందని నిర్ధారించడం మన బాధ్యత అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, న్యాయం సౌభ్రాతృత్వపు విలువలను కాపాడుకోవడం ప్రజాస్వామ్య హక్కులని తెలిపారు.

వివక్ష, అసమానతలు లేని సమాజం కోసం విద్యార్థులు, అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఐటీఎఫ్ డైరెక్టర్ ప్రొఫెసర్ మురళీదర్శన్ మాట్లాడుతూ న్యాయమైన మరియు సమానమైన సమాజం కోసం డాక్టర్ అంబేద్కర్ యొక్క విజన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సమ్మిళిత ఆర్థిక వృద్ధి మరియు సామాజిక అభివృద్ధి అవకాశాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ఏవో రణధీర్ సాగి, సెల్ కన్వీనర్ డాక్టర్ అజయ్ సభ్యులు, అధ్యాపకులు, విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి ధర్నా

**నస్పూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** విద్యారంగ సమస్యలను పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు, సంక్షేమ వసతి గృహల్లోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ ఏవోకు అందజే శారు. ఆశిష్, అమోఘ్, రంజీత్, వాసు, సాయికృష్ణ, పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన



**చెన్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** కిష్టంపేట, ఆస్నాద్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం అదనపు కలెక్టర్ మోతిలాల్ పరిశీ లించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి మద్దతు ధర తోపాటు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. దళారులను నమ్మి మోసపో కుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూ చించారు. తేమ శాతం, మట్టి గడ్డలు లేకుండా నాణ్య మైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాల న్నారు. భీమారం మండలం పోలంపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ మోతిలాల్ పరిశీలించారు. రైతులు దళారులను నమ్మిమోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.

## హత్య కేసులో వ్యక్తి అరెస్టు

**బెల్లంపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా పాత బెల్లంపల్లి ఎస్టీ కాలనీ జరిగిన ఘర్షణలో మహిళా మృతికి కారణమైన నిం దితున్ని పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం బెల్లంపల్లి రూరల్ సిఐ కార్యాలయంలో సంఘటన వివరాలను బెల్లం పల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ విలేకరులకు వెల్లడిం చారు. పాత బెల్లంపల్లిలో ఎస్టీ కాలనీలో జరిగిన ఘర్ష ణలో ఎండల కమలను కమ్మరి మహేష్ చంపాడని పేర్కొన్నారు. మన్నెగూడెం చెందిన కమ్మరి మహేష్ గత మూడు సంవ త్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన మౌనికతో వివాహ మైంది. అత్తవారి లైను పద్మ ఇంట్లో కాపురం ఉంటున్నాడు. గురువారం రాత్రి భార్య,అత్తలో మహేష్‌కు మధ్య పని గురించి గొడవ జరిగింది. ఈ గొడవ క్రమంలో తన చిన్న అత్త, కమల అక్కడికి వచ్చి మహేష్‌ను సముదాయించి ప్రయత్నం చేసింది. తన అత్త, భార్యకి అనుకూలంగా మాట్లాడతావని అగ్రహం తో కమలపై గూనపెంకతో తలపై కొట్టగా ఆమె తీవ్రం గా గాయపడింది. మరోసారి బోరింగ్ దగ్గరకు వెళ్లి నీళ్లు కొడుతున్న కమలపై దాడి చేశాడు. ఈ దాడి లో కిందపడిపోయింది. నిందితుడు అక్కడి నుండి పరార య్యాడు. గాయపడిన కమలను ఆసుపత్రి తరలించా రు. ఆసుపత్రిలో ఆమె మృతి చెందింది. పరారీలో ఉన్న నిందితుడు మహేష్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని జ్యుడీషియల్ రిమాండ్ చేసినట్లు సిఐ తెలిపారు.

# అటవీ నర్సరీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** కుమురం భీం అసిఫాబాద్ జిల్లాల్లో ఫారెస్ట్ నర్సరీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్ర ధాన కార్యదర్శి భోగి ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవా రం జిల్లా కేంద్రంలోని డిఎఫ్ఓ కార్యాలయంలో ఏవో వెంకట కృష్ణకు వేతనాలు చెల్లించాలని కోరుతూ వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ గత తొమ్మిది నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో రెబ్బెన, తిర్యాణి, సిర్పూర్‌లోని పెదబండ ఫారెస్ట్ నర్సరీలలో పని చేస్తున్న కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నా రని, కుటుంబాన్ని పోషించుకోలేక అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లిం చాలని ఫారెస్ట్ అధికారుల దృష్టికి పలు సార్లు తీసుకెళ్లినా కాల యాపన చేస్తున్నారన్నారు. వేతనాలు చెల్లించని అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డిఎఫ్ఓ కార్యాలయాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు. నర్సరీ కార్మికులకు కనీస వేతనం రోజు కూలీ రూ.600, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఫారెస్ట్ నర్సరీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్, ఉపాధ్యక్షుడు సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం సంఘమిత్ర, కార్మికులు శంకరమ్మ, మీనాక్షి పాల్గొన్నారు.



## సారంగాపూర్ ప్రజాపాలన విజయోత్సవాలు



**సారంగాపూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో,హనుమాన్ తండాలో ప్రజా పాలన విజయోత్సవాలు భాగంగా గురు వారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభి షేకం నిర్వ హించి మిఠాయిలు పంచారు అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది మాట్లాడారు.. ఎన్నికల్లో ఇచ్చిన మాట కట్టుబడి రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ తోపాటు రైతు భరోసా,రైతు భీమా,రైతు పండించిన సొన్నపడ్లకు క్వింటాలుకు రూ.500/- బోనస్ పంటి పథకాలు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ అనిఅన్నారు. అనంతరం బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ మహమ్మద్,శ్రీనివాస్ రెడ్డి విలాస్ రావు,లక్ష్మన్ రాజన్న,రాజు,పోతన్న, పృథ్వీరాజ్ ,చిన్నయ్య,, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**జన్నారం, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించుదామని అంబేద్కర్ సంఘం జన్నారం మండల అధ్యక్షుడు చిట్టిమల్ల భరత్ కుమార్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ పలాలు అందించిన మహా నాయకుడు అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ బీసీ సంఘం జిల్లా నాయకులు కోడూరు చంద్రయ్య బోర్లకుంట ప్రభుదాస్ ముజాఫర్ అలీ ఖాన్ దాముఖ కరుణాకర్, తాళ్లపల్లి రాజేశ్వర్ ఇందయ్యా రమేష్ నరస గౌడ్, లక్ష్మీనారాయణ, బెంజిమెన్, ప్రభుదాస్ శ్రీనివాస్ గౌడ్ రాజన్న ఫసియుల్లా జనార్ధన్ ప్రభుదాస్ కుమార్ స్వామి జంగం రవిప్రశాంత్ ప్రవీణ్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి



**బెల్లంపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోస మే వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశా నికి అనువైన రాజ్యాంగాన్ని రచించారని నాయకులు పేర్కొన్నారు. అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు బెల్లంపల్లిలో ఘనంగా నిర్వహించా రు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మా ట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడిని ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఆయన రచిం చిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. సమా జంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామా హిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అదేవిధంగా బెల్లంపల్లి పట్టణంలో బజార్ ఏరియాలో నడిబొడ్డున ఉన్నటువంటి ఏరియా కి కాంట చౌరస్తా పేరు 60 సంవత్సరాల నుంచి ఉండేది. గత కొద్ది రోజుల క్రితం కౌన్సిల్ సభ్యులు అందరూ కలిసి కాంట చౌరస్తా కి అంబేద్కర్ చౌరస్తాగా మార్చాలని కౌన్సిల్ తీర్మానం చేసుకోవడం జరిగింది... కావున ఈరోజు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంటా చౌరస్తా కి ఆ గొప్ప మహానుభావుడు అంబేద్కర్ చౌరస్తా యొక్క పేరు పెట్టడం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్ కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిల్ సభ్యు లు రాయలింగ్, సురేష్, శ్రీను సూరం బానిష్, సము ద్రాల లావణ్య ఆస్మా షేక్ పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై అవగాహన



**కాగజ్‌నగర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావ్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో కాగజ్ నగర్ టౌన్ పో లీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాలలో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమా దాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్, గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవ శ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. కార్య క్రమంలో భాగంగా సి.ఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నా యని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపో వద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని, తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అను మానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడన మ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు వద్దకు వస్తారని అన్నారు. కార్యక్రమంలోసి.ఐ రాజేంద్రప్రసాద్, ఎస్.ఐ. రమేష్, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచెందర్, రోహిత్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, విద్యార్థులు పాల్గొన్నారు.



# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం





**ముథోల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** క్రీడలతో విద్యార్థులు శారీరిక మానసిక ఉల్లాసం పొందుతారని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని అష్ట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి నుంచి జాతీయస్థాయిలో అవార్డులను పొందడం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రోత్సహించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రతి విద్యార్థి విద్య ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకొని కుటుంబంతో పాటు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. జాతీయ స్థాయిలో గెలుపొందిన విజేతలైన విద్యార్థులకు అవార్డులను అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రహరిగోడ, 20 లక్షల నిధులతో చేపట్టిన సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. ముథోల్ మండల కేంద్రంలో రూ. 80లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ భూమిపూజ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నేతలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ముథోల్ మండల కేంద్రంలో రూ. 80 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు డ్రెయిన్ నిర్మాణ పనుల ప్రారంభానికి శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్వహించబడింది. అనంతరం గోదావరి తీరంనున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరి శీలించారు. నెల రోజుల్లో రైతులకు సాగునీరు అందించాలని, లేనియెడల నీ కాంటాక్ట్ ను రద్దు చేస్తానని సదర్ కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. అంతకు ముందు శ్రీ సీతారాముల ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి నర్స గౌడ్, మండల విద్యాధికారి రమణా రెడ్డి, ప్రధానో పాధ్యాయులు సాయి రెడ్డి, రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు రామచందర్ మోహన్ రెడ్డి, కిష్టారెడ్డి, సుదర్శన్ స్థానిక నాయకులు మోహన్ రెడ్డి, ముత్యం రెడ్డి, రాములు, సుభాష్ రెడ్డి, సతీష్ రెడ్డి, కిషన్, సుధాకర్, ముత్యం, శ్రావన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరులను రక్షించాలి

## అటవీ శాఖ రేంజ్ అధికారి శివకుమార్

**చెన్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

సహజ వనరులను రక్షిస్తే అవి మనల్ని రక్షి స్తాయని మంచిర్యాల జిల్లా చెన్నూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శివకుమార్ అన్నారు. చెన్నూరు మండలం కిష్టంపేట బిఆర్ అంబేద్కర్ ఈకో పార్క్ ఆవరణలో వివిధ పాఠశాలకు చెం దిన విద్యార్థులకు వన్యప్రాణుల ప్రాముఖ్యత మరియు వన్య ప్రాణులు మానవాలికి ఎలా తోడ్పాటును అందిస్తాయి, పక్షులు వాటి జీవన విధానం, పక్షుల వలన కలిగే ప్రయోజనాల గురించి మరియు జీవ వైవిద్యంలో సీతాకోకచిలుకల పాత్ర వాటి ప్రాముఖ్యత గురించి అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు కావున ప్రతి విద్యార్థి సహజ వనరు లపై అవగాహన కలిగి ఉండాలని వాటిని రక్షించుటలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. అడవిలో మంటలు చెలరేగితే మాన వాళికి కలిగే ముప్పు ఏ విదంగా ఉంటుందో వివరిచారు. అనంతరం పార్టీ శాల విద్యార్థులు అర్బన్ పార్క్ ఏరియాలో విహరిస్తూ పక్షులను, సీతాకోకచిలుకలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ రేంజ్ అధికారి పి ప్రభాకర్, అటవీ శాఖ అధికారులు అంజయ్య, రాజేష్ బీట్ అధికారులు జ్యోతి, సంధ్య పాల్గొన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ నాయకుల రిలే నిరాహార దీక్ష



**మంచిర్యాల, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** పేద, మధ్య తరగతి ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, కల్పించాలని శుక్రవారం ఐబీ చౌరస్తాలో ధర్మ సమాజ్‌పార్టీ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ ప్రజలందరికి నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించాల న్నారు. అర్హులైన నిరుపేదలకు ఎకరం భూమి, సాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. పేదలందరికి 200 గజాల ఇంటి స్థలంతో పాటు 4 గదు ల ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల పక్షాన ధర్మ సమాజ్ పార్టీ పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. జంగపెల్లి రామ స్వామి, నందిపాటి రాజు, తాళ్లపల్లి చంద్రశేఖర్, గొడిసెల సురేందర్, అజయ్, క్రాంతి, సందీప్, కళ్యాణ్, కిరణ్, మారుతి, రమేష్, మనోహర్, శ్రీనివాస్, రాజాచారి, సంతోష్‌బాబు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెస్సింగ్ భూముల్లో మట్టి దొంగలు

**బెల్లంపల్లి, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** అధికారుల నిర్లక్ష్యం పాలకుల అలసత్వం అక్రమార్కుల కి కాసులు కురిపిస్తుంది. బెల్లంపల్లి పట్టణం ఫుడ్ ప్రాసెసింగ్ భూములు కొందరికి ఉపాధిగా మారింది. కాంట్రాక్టర్లు, ట్రాక్టర్ ఓనర్లు పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారు. అనుమతి లేకుండా ప్రభుత్వ భూమిలో గత కొంతకాలంగా అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నారు. అనుమతి లేకుండా ప్రభుత్వ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టరాదన్న నిబంధనను కాంట్రాక్టర్లు ట్రాక్టర్లు ఓనర్లు ఉల్లంఘిస్తున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు కేటాయించిన ప్రభుత్వ భూములను కొందరు కాంట్రాక్టర్లు, ట్రాక్టర్ ఓనర్లు తమ అక్రమ వ్యాపారానికి వినియోగించుకుంటున్నారు. లక్షల రూపాయలను ఉత్తిపుణ్యాన వెనుకేసు కుంటున్నారు. ప్రభుత్వ భూముల లక్ష్యంగా మట్టి దందా సాగుతుంది. పలుకుబడి, అధికారుల అండదండలతో మట్టి చోరీకి అడ్డులేకుండా పోతుంది.

### బొందల గడ్డగా ఫుడ్ ప్రాసెసింగ్ భూములు..

బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలకు సమీపంలో ఫుడ్ ప్రాసెసింగ్ మిశ్రమ పరిశ్రమ భూముల్లో అనుమతి లేకుండా మట్టి తరలింపుతో బొందలగడ్డలను తలపిస్తున్నాయి. కాంట్రాక్టర్లు ట్రాక్టర్ ఓనర్లు మట్టి దందా వల్ల ప్రభుత్వ సంపద దుర్వినియోగం అవుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్భయంగా మట్టిని ఎత్తుకెళ్తున్నారు. రాత్రనకా పగలనకా మట్టి చోరీ దందా నిరంతరం సాగుతుంది. ఉచితంగా ప్రభుత్వ భూముల నుంచి మట్టిని తీసుకెళ్తూ సదరు ట్రాక్టర్ ఓనర్లు, కాంట్రాక్టర్లు లక్షల్లో లాభపడుతున్నారు. కొందరు కాంట్రాక్టర్లు తాము నిర్వహించే రోడ్డు, భవన నిర్మాణ, ఇతర పనులకు అక్రమంగా ప్రభుత్వ భూముల్లోని మట్టిని తీసుకెళ్తున్నారు. ట్రాక్టర్ మట్టికి కనీసం రూ.2 వేల కు పై రేటు ఉంటుంది. ఖర్చును తగ్గించుకునేందుకు కాంట్రాక్టర్లు మట్టిని స్వాహా చేస్తున్నారు. అదేవిధంగా ట్రాక్టర్లు ఓనర్లు అక్రమంగా మట్టిని తరలిస్తూ వేల రూపాయలు లబ్ధి పొందుతున్నారు. మట్టి దందా ఇక్కడ సర్వసాధారణమైంది. దీంతో పట్టణం శివారులోని ప్రభుత్వ భూముల్లో మట్టి అక్రమ తవ్వకాలతో ప్రభుత్వ భూములు బొందల గడ్డలుగా దర్శనమిస్తున్నాయి. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్కడ మట్టిని కాజేస్తారు. దీంతో శివారులోని మట్టి తవ్వకాల తో నిలువెత్తు గోతులు లేని భూమి కనిపించదంటే అతిశయోక్తి కాదు.

### చోద్యం చూస్తున్న అధికారులు..

బెల్లంపల్లిలో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నడుస్తున్న మట్టి తవ్వకాల పై అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ భూముల్లో మట్టి కి రక్షణ లేకుండా పోయింది. అక్రమంగా మట్టి తరలిపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సంపదను కాపాడాల్సిన అధికారులు ఇలా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మట్టి అక్రమ దందా పై అధికారుల నిర్లక్ష్యమో, లేదా వారితో కరచాలమా తెలియదు కానీ, బెల్లంపల్లిలో మాత్రం మట్టి దందా మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ఇప్పటికైనా అధికారులు యదేచ్ఛగా సాగుతున్న మట్టి దందాను అరికట్టాల్సిన బాధ్యతను ఇక నుంచి అయినా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై సంబంధిత తహసీల్దార్ జ్యోత్స్నను సెల్ ఫోన్ లో సంప్రదించగా స్పందించలేదు.

# మంచిర్యాల- వరంగల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే-163 పనులకు ఎట్టకేలకు మోక్షం

**మంచిర్యాల, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల- వరంగల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే-163 పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. హైవే నిర్మాణానికి సేకరించిన భూముల్లో ట్రెంచ్ తవ్వకాలు 70 శాతం మేర పూర్తికాగా, రైతులకు నగదు చెల్లింపులు అంతే శాతం పూర్తయ్యాయి. మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అనుసం ధానం చేస్తూ నాలుగు వరుసలు గల నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే-163ని సుమారు 400 కిలోమీటర్ల మేర నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. పట్టణాలు, జనావాసాలకు దూరంగా మైదాన ప్రాంతాల మీదుగా సాగే విధంగా జాతీయ రహదారి నిర్మాణానికి రూపకల్పన చేశారు. మహారాష్ట్రలోని నాగపూర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ జాతీయ రహదారి నిర్మా ణంలో భాగంగా మంచిర్యాల వయా మంథని వరంగల్ వరకు రహదారి నిర్మాణానికి ప్రతిపాదించారు. రహదారి నిర్మాణం పూర్తయితే మూడు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడనుం డగా, ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల మధ్య రవాణా మరింతగా సులభతరం కానుంది. నాగ్‌పూర్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం రైతుల నుంచి సేకరించిన భూముల్లో ట్రెంచ్‌ల తవ్వకాల పనులు దాదాపు 70 శాతం మేర పూర్తయ్యాయి. ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు ఆర్బిట్రేషన్ ద్వారా ఎకరాకు రూ.20 లక్షలు చెల్లించేందుకు రైతులతో పరస్పర అంగీకారం కుదరడంతో నగదు చెల్లింపుల్లో వేగం పుంజుకున్నాయి. హైవే నిర్మాణం కింద జైపూర్ మండలంలో సుమారు 110 హెక్టార్ల భూ సేకరణ జరిపారు. మండలంలోని ఇందారం శివారులోని నర్వా నుంచి పౌనూర్ గ్రామంలోని గోపాల్‌పూర్ వరకు రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 14 గ్రామాల్లోని 110 హెక్టార్ల భూములు రహదారి కోసం సేకరించారు. వీటికి సంబంధించి ఇప్పటి వరకు రూ.31 కోట్ల చెల్లింపులు జరుగగా, మరో రూ.15 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. జాతీయ రహదారి కోసం అధికారులు సేకరించిన భూముల్లో ధరణిలో లేని వాటికి పరిహారం చెల్లించే విషయంలో కొంత సందిగ్ధం నెలకొంది. జిల్లాలో వందల ఎకరాలు ధరణిలో నమోదు కాలేదని తెలుస్తోంది. ప్రభు త్వం ప్రకటించిన విధంగా సాదా బైనామాను ఆన్‌లైన్ చేసుకోవడం కోసం రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటి వరకు పట్టాదారు పాస్ పుస్త కాలు అందలేదు. మరోవైపు ధరణి పోర్టల్‌లోనూ నమో దు చేయలేదని సమాచారం. దీంతో సంబంధిత రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా రహదారి కింద ముంపునకు గురయ్యే భూములకు ప్రభుత్వపరంగా చెల్లించే పరిహారంపై కొందరు రైతులు పెదవి విరుస్తున్నారు. బహిరంగ ధర ఎకరాకు కనీసం రూ.40 లక్షలు పలుకుతుండగా, అధికా రులు నిర్ణయించిన మేరకు అందులో సగం మాత్రమే వస్తుందనే నిరాశలో ఉన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల కింద కోల్పోతున్న భూముల మాదిరిగా మార్కెట్ విలు వకు మూడు రెట్లు పరిహారం చెల్లిస్తే బాగుండేదని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు ముంపు రైతులు కలెక్టర్ కుమార్‌దీపక్‌కు వినతిపత్రం అందజే శారు. అయినప్పటికీ పరిహారం విషయంలో ఎలాంటి పురోగతి లేదని రైతులు చెబుతున్నారు. జైపూర్ మండలం మీదుగా జాతీయ రహదారి వెళ్తుండటంతో సమీపంలోని భూముల ధరలు పెరి గాయి. అధికారులు సేకరించిన సమయంలో ఉన్న ధరల కంటే ప్రస్తుతం రెండింతలు పెరిగినట్లు తెలుస్తోంది. దీంతో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న భూముల రైతులు ఆనందంలో ఉన్నారు. భూముల ధరలు పెరగ డంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంటోంది. ప్లాట్ల వెంచర్లు ఏర్పాటు చేస్తుండటంతో సమీపంలోని భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఎకరా రూ.20లక్షలు పలికే చోట ప్రస్తుతం రూ.50 లక్షల వరకు ధర పలుకుతున్నట్లు తెలుస్తోంది.

# ఇది మన అమరవీరుల త్యాగాల తెలంగాణ తల్లి




తెలంగాణ తల్లి చిత్రం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతీకగా చూపేట్లుగా రూపొందించబడింది. 'తెలంగాణ తల్లి' చిత్రంలో ఒక మహిళా ప్రతిమ ఉంది. ఆమె ఒక ఆధునిక భారతీయ స్త్రీ వేషంలో ఉంటుంది, ఆమె చేతల్లో వివిధ రకాల పంటల గింజలు,పండ్లు ఉన్నాయి. ఇవి తెలంగాణ రాష్ట్రం యొక్క వ్యవసాయ సంపదను సూచిస్తాయి. ఆమె పచ్చ రంగు చీర ధరించి ఉంది, ఇది భూమి, ప్రకృతికి సంబంధించినదిగా భావించబడుతుంది. ఆమె పాదాల కింద ఒక నీలం రంగు ఆధారం ఉంది, ఇది సమాజం లేదా ప్రజల మద్దతును సూచిస్తుంది. తెలంగాణ తల్లి పదం తెలంగాణ రాష్ట్రాన్ని మాతృమూర్తిగా ప్రతినిధీకరించే ప్రతీకగా ఉపయోగించబడుతుంది, ఇది రాష్ట్ర సంస్కృతి, చరిత్ర, ప్రజల కలలను ప్రతిబింభిస్తుంది.



## తెలంగాణ తల్లి విగ్రహా
# ఆవిష్కరణకు సర్వం సిద్ధం

సచివాలయంలో ఏర్పాటు చేయబోయే తెలంగాణ తల్లి విగ్రహా విష్కరణకు సర్వం సిద్ధమైంది. ఈనెల 9వ తేదీన విగ్రహావిష్కరణ కార్యక్రమం గ్రాండ్‌గా జరుగనుంది. సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఆకుపచ్చ రంగు చీరలో తెలంగాణ తల్లి రూపం, చేతిలో మొక్కజొన్న, వరి కంకులు, మెడలో 3 ఆభరణాలు, కాళ్లకు మెట్టెలు, పట్టీలు పెట్టిన ఈ కొత్త విగ్రహం ఆకట్టుకుంటోంది. హైదరాబాద్  శివారులోని పెద్ద అంబర్‌పేట వద్ద సచివాలయ అధికారులు విగ్రహాన్ని తయారు చేయించారు.

ఇదిలా ఉండగా.. తెలంగాణ తల్లి విగ్రహం రూపులేఖల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. గతంలో తెలంగాణ తల్లి విగ్రహం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె కవితను పోలి ఉందన్న విమర్శలు వచ్చాయి. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం తెలంగాణ తల్లి విగ్రహం రాచరిక పోకడలతో.. దొరల అహంకారానికి గుర్తుగా ఉందని మొదటి నుంచి ఆరోపిస్తూ వచ్చారు. చివరకు ఆయన అన్నట్లుగానే కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని సిద్ధం చేయించి ఆవిష్కరణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

## తెలంగాణ తల్లిరూపంపై సస్పెన్స్ వీడింది.

ఈనెల 9న సచివాలయం ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్న తెలంగాణ తల్లి విగ్రహ నమూనా బహిర్గతమైంది. బంగారు అంచుతో కూడిన పచ్చటి చీర, ఎరుపు రంగు జాకెట్ నుదుటన తిలకంతో తెలంగాణ తల్లి రూపు దిద్దుకుంది. చేతిలో మొక్కజొన్న వరి సజ్జలున్నాయి. విగ్రహం కింద గద్దెపై బిగించిన పిడికిలిని చిత్రీకరించారు. రాష్ట్రంలోని సగటు మహిళను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ తల్లిని తీర్చిదిద్దినట్లు తెలిపాయి.

## తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా

రాష్ట్ర సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు గతంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండేలా పలు జాగ్రత్తలు తీసుకున్నారు. డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే వెల్లడించారు. కాగా విగ్రహ ఆవిష్కరణ కోసం ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి.

## రూ.5.30 కోట్ల వ్యయంతో..

జవహార్‌లాల్ నెహ్రూ ఫైనాన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గంగాధర్ ఈ చిత్రానికి రూపకల్పన చేశారు. ప్రముఖ శిల్పి రమణారెడ్డి బృందం కాంస్యవిగ్రహాన్ని తయారు చేసింది. 17 అడుగుల కాంస్య విగ్రహాన్ని సిద్ధం చేసింది. విగ్రహాన్ని ఇప్పటికే సచివాలయం ప్రాంగణానికి తరలించారు.

విగ్రహం ఎత్తు 17 అడుగులు కాగా కిందిగద్దె మరో మూడు అడుగులతో రూపొందించారు. సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో తెలంగాణ తల్లి విగ్రహం, పరిసరాల్లో ఫౌంటెన్ పచ్చిక బయళ్లను అందంగా తీర్చిదిద్దారు.

- ప్రభాత సమాచారం, ప్రతినిధి









# భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సెంట్ జోసెఫ్ కాన్వెంట్ హైస్కూల్లో జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన - జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనకు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠ శాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షిషాలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యార్థులు పట్టుదలతో చదవి అనుకున్న లక్ష్య సాధనకు కృషి చేయాలనీ అన్నారు. క్రమంగా పెరుగుతున్న టెక్నాలజీను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు నూతన విషయాలను నేర్చుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆచరణాత్మక విద్యను అందించడం ద్వారా సొంతంగా ఇటువంటి వైజ్ఞానిక ఆవిష్కరణలు తయారు చేయగలుగుతారని అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనల నుంచి ఎక్కువ సంఖ్యలో రాష్ట్రస్థాయిలోకి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. నేడు ప్రపంచాన్ని సైన్స్ అండ్ టెక్నాలజీ శాసిస్తుందని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అంతకుముందు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. అనంతరం ఎన్‌సిసి అధికారులకు కలెక్టర్ బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే ఏర్పాటు చేయబడిన వైజ్ఞానిక ప్రదర్శనలను కలెక్టర్, అతిథులు తిలకించారు. విద్యార్థులందరిని వారు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనల గురించి సమాచారాన్ని అడిగి రాబట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులందరినీ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.















## విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో

# ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింపజేస్తాయి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**800లకుపైగా ప్రదర్శనలు**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు**

**నిర్మల్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ మేళా శుక్రవారం స్థానిక సెయింట్ థామస్ పాఠశాల ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేలాదిగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు హాజరయ్యారు. 800 కు పైగా ఈ మేళాలో విద్యార్థులు తెచ్చిన ప్రాజెక్టులు ప్రదర్శింపబడ్డాయి. వీటిని తిలకించడానికి ఆయా పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తండోపతండలుగావచ్చారు. విద్యార్థులు తెచ్చిన వారి వారి ప్రాజెక్టుల తయారీ, వాటి ఉపయోగాలను తిలకించడానికి వచ్చినవారికి వివరించడం కనిపించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా గ్రంథాలయం చైర్మన్ అర్జుమంద్ అలీలను బ్యాండ్ మేళాలతో, విద్యార్థినీలు వారిపై పూల వర్షం కురిపించిన వేళ ఎన్‌సిసి విద్యార్థులు ముఖద్వారం నుండి స్టేజి వరకు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక, ఇన్స్పైర్ ప్రదర్శనలతో విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, పోటీ తత్వం, కొత్త విషయాలు నేర్చుకోవాలనే జిజ్ఞాస పెంపొందుతాయని అన్నారు. అలాగే వారిలో నేర్చుకోవాలన్న కుతూహలం, శోధన, పరిశీలన, ఆలోచన లాంటివి మరింత మెరుగుపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు .రెండు రోజులపాటు కొనసాగే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులు వైజ్ఞానిక ఆవిష్కరణలు చేసే విధంగా తయారవుతారని ఆమె పేర్కొన్నారు .నూతన ఆవిష్కరణలు చేసే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో దాదాపు 800 మంది విద్యార్థులు ప్రదర్శనలు ఏర్పాటు చేశారని ఆమె చెప్పారు. ఈ ప్రదర్శనలో నుండి ఎక్కువ సంఖ్యలో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ మాట్లాడుతూ ఇలాంటి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని చెప్పారు. విద్యార్థులు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనడం వల్ల వారిలో నూతన ఆవిష్కరణల వైపు ఆసక్తి రేకెత్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వారు తిలకించి అభినందించారు. అనంతరం విద్యార్థులు తీసుకువచ్చిన ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులతో తయారీ చేసిన విధానం, ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు.









ప్రభాత సమాచారం Digital Edition

తెలంగాణ తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్ ఉమ్మడి

జిల్లా వార్తలు



# కాగజ్‌నగర్ డివిజన్‌లో రెండు పులులు

## రాష్ట్ర పీసీసీఎఫ్ చీఫ్ ఆర్ఎమ్ డో[బ్రియాల్



**కాగజ్‌నగర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ డివిజన్‌లో రెండు పులులు తిరుగుతున్నాయని తెలంగాణ పీసీసీఎఫ్(ప్రిన్సిపల్ చీఫ్ కన్జ ర్వేటర్ ఆఫ్‌ఫారెస్ట్) చీఫ్ ఆర్ ఎమ్ డో[బ్రియాల్ అన్నారు. శుక్రవారం తెలంగాణ-మహా రాష్ట్ర సరిహద్దులోగల సిర్పూ ర్(టి)మండలంలోని హుడ్కిలి, జక్కాపూర్, మాకిడి సరిహద్దు లో పులులు సంరక్షణ, మను షుల ప్రాణరక్షణ తదితర అంశాలపై మహా రాష్ట ప్రభుత్వం, అటవీశాఖ అధికారులు అనుసరిస్తున్న విధి విధానాలపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడోబా పులల సంరక్షణ అభయారణ్యంలో త్వరలో పర్యటిస్తామని అన్నారు. డివిజన్ లో తిరిగే పులులు పదిరోజులక్రితం కాగజ్‌నగర్ మండలం లోని నజ్రుల్‌నగర్‌లో ఓ మహిళను హతమార్చ డం, సిర్పూర్(టి) మండలం దుబ్బగూడలో సురేష్ అనేవ్యక్తిని గాయపర్చడం చేసిందన్నారు. ఇదే క్రమంలో మహారాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖాధికారులు అనుసరిస్తున్న విధానాలు, పులుల కదిలికలు, వాటి సంతానోత్పత్తికి తీసుకో వాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. తాము రెండు రోజుల్లో తడోబా అభయారణ్యంలో తప్పకుండా పర్యటిస్తామన్నారు. అనంతరం మహారాష్ట్ర చంద్రాపూర్ జిల్లా డీఎఫ్‌వో అవదుత్‌వార్, దాబా ఎఫ్ఆర్వో గౌడ్‌కార్‌తో అక్కడి వన్యప్రాణుల సంర క్షణ పై చర్చించారు. సిర్పూర్(టి)రేంజ్ పరిధి లోని ఇటిక్యాల పహాడ్ గ్రామంలో అటవీశాఖ నర్సరీని పరిశీలించారు. మొక్కలు ఏపుగా ఎదిగే విధంగా సంరక్షించాలన్నారు. అలాగే చీలపల్లి, మెట్‌పల్లి, రావన్‌పల్లి గ్రామాల్లో పర్యటించి పులి కదిలికలపై భాగంగా పులిఅడుగులను గుర్తిం చారు. సిర్పూర్(టి) రేంజ్‌లోని వెంపల్లి సమీపం లో ఏర్పాటు చేసిన టవర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా అటవీశాఖాధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలుసూచనలు, సల హాలు ఇచ్చారు. ఆయనవెంట రాష్ట్ర వైల్డ్‌లైఫ్ పీసీసీఎఫ్ చైర్మన్ ఏలుసింగ్ మేరు, ఎఫ్‌డీవో నీరజ్‌కుమార్ టి[బెవాల్, కాగజ్‌నగర్ డీఎఫ్‌వో శాంతారాం తదితరులు పాల్గొన్నారు.

### పులి దాడిలో గేదె మృతి..

**బెజ్జూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్(టి)మండలం చీలపల్లి గ్రామానికి చెందిన జెల్ల నాగేష్ అనే రైతుకు చెందిన గేదెను శుక్రవారం పులి దాడి చేసి హతమార్చింది. చీలపల్లి, కొత్తగూడెం గ్రామాల మధ్య అటవీ ప్రాంతాల్లో గల గుట్ట శివారులో పశువులు మేత మేస్తుండగా మధ్యాహ్నం గేదెను పులి హత మార్చింది. ఈ మేరకు అటవీశాఖ అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించి పులి దాడి చేసినట్లుగా నిర్ధారించారు.

---

#### విధులకు టీచర్ ఎగనామం..

# ప్రైవేట్ వ్యక్తితో విద్యార్థులకు పాఠాలు

## సస్పెండ్ చేసిన ఐటీడీఏ పీఓ...

**ఉట్నూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

విధులకు ఎగనామం పెట్టడమే కాకుండా వేరే ప్రైవేట్ వ్యక్తిని ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు చెప్పిపిస్తున్నందున సదరు టీచర్‌ను ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా సస్పెండ్ చేశారు. శుక్రవారం ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా నార్నూర్ మండలంలోని గంగాపుర్, దేవరిగూడ, నాగాల్ కొండ గ్రామాల్లోని టీడబ్ల్యూపీఎస్‌లను అకస్మికంగా తనిఖీ చేశారు. గంగాపూర్ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సమయంలో టీచర్ యశ్వంత్ విధులకు రావడం లేదని, వేరే వ్యక్తిని నియమించుకున్న సందర్భంగా వెంటనే సస్పెండ్ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టడం లేదని తెలియడంతో వెంటనే మిడ్ డే మిల్స్ ఏజెన్సీని రద్దు చేశారు. అక్కడే ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం నాగల్ కొండలోని ఆ శ్రమ పాఠశాల తనిఖీ చేశారు. అనంతరం మోడల్ స్పాట్స్ స్కూల్ బాలికల పాఠశాలను సందర్శించారు. మెనూ ప్ర కారం భోజనం అందించాలని, గత వారం ఇప్పటి వరకు డైట్ వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పీఓ మాట్లాడుతూ ప్రభుత్వ టీచర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఆశ్రమ పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టలాని సూచించారు.

### మాల సంఘం అంబేద్కర్ వర్ధంతి

**బోథ్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో బోథ్ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత దళిత బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి ని నిర్వహించారు. మహానీయుడికి నివాళులు అర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం మం డల అధ్యక్షుడు ఎలుక రాజు, మాజీ జెడ్పిటిసి సంధ్యారాణి, లక్ష్మణ్ మునేశ్వర్ సోమన్న సురేందర్,ఉషన్న,అమృత రావు పాటిల్, రమేష్,కరుణాకర్ ప్రభాకర్ పాల్గొన్నారు.



---

#### ఈఎస్ఐ ఆసుపత్రిని పరిశీలించిన

# డిప్యూటీ డైరెక్టర్స్ బృందం



**కాగజ్‌నగర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిని కేంద్ర ఈఎ స్ఐ ఆసుపత్రుల డిప్యూటీ డైరెక్టర్స్ బృంద సభ్యులు శుక్రవారం పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన ఈఎస్ఐ భవనంపై అధ్య యనం చేశారు. వర్షాకాలంలో భవన స్థితిగతులపై వివరాలు సేకరించారు. డిస్పెన్సరీని పరిశీలించారు. పట్టణంలోని పలుభవనాలను కూడా పరిశీంచారు. ఈ సందర్భంగా బృందసభ్యులు మాట్లాడుతూ ఈఎస్ఐ భవనం మార్చుటమా..? లేక నూతన భవనం నిర్మించడమా..? అనేఅంశాలను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. నివేదికను నేరుగా కేంద్ర ఈఎస్ఐ కార్పొరేషన్‌కు పంపించనున్నట్టు తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్స్ రణధీర్, వేద ప్రకాష్, మహేష్, జూనియర్ఇంజనీర్ రామయ్య, జగన్ ఉన్నారు.

---

# పోలీస్ కంట్రోల్ డబ్బానే వారి నివాసం

## ఇద్దరు మానసిక రోగుల దయనీయ జీవనం - భైంసా బస్టాండ్ వద్ద ఈ దుస్థితి

**భైంసా, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

*కొందరి జీవన విధానాన్ని చూస్తే ఇంత దయనీయంగా బతుకుతారా అనిపిస్తుంది. భైంసా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ట్రాఫిక్ ని కంట్రోల్ చేయడానికి పోలీసులు ఉండే కంట్రోల్ డబ్బా పాతబడడంతో అందులో ఇద్దరు మానసిక రోగులు ఉంటున్నారు. కంట్రోల్ డబ్బానే వారికి ఇల్లయింది. దారిన వచ్చిన పోయేవారు వారికి ఆహారాన్ని అందిస్తున్నారు. ఎక్కడి నుంచి వచ్చారు అని ప్రశ్నిస్తే ఒకసారి తమది ఆంధ్ర ప్రాంతమని, వివరాలు అడిగితే సమాధాన్ని దాటవేస్తున్నారు. ఇటువంటి మానసిక రోగుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.*



---



#### మార్కెట్ యార్డును సందర్శించిన

# ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

రైతులు పండించిన పంటలను అమ్మేందుకు ఇబ్బందులు పడకుండా చూడాలని ఎమ్మెల్యే పాయల శంకర్ సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ యార్డులో సోయా, పత్తి కొనుగోళ్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తేమ విషయం, పంట విక్రయానికి యజమాని రావాలన్న నిబంధనలపై కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. త్వరలోనే సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు. ఆరుగాలం శ్రమించి పంటను పండించిన రైతు విక్రయించేందుకు కష్టలు పడకుండా అధికారులు ముందుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఎమ్మెల్యే పాయల శంకర్ సూచించారు. సోయా కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్మెంట్ ఇవ్వాని కారణంగా ఇబ్బందులు వచ్చాయన్నారు. అధికారులు ముందస్తుగా అన్ని చూసుకోవాలని, కాగితలు లేవు, అలర్ట్మెంట్ రాలేదని చెప్పడం సరికాదన్నారు. తేమ విషయంలో సీసీఐ అధికారులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో వసతులు, సౌకర్యాలతో పాటు కొనుగోళులు సజావుగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి మధుకర్, బీజేపీ నాయకులు అధినాథ్ ఉన్నారు.

#### యుటీఎఫ్ మహాసభను

# విజయవంతం చేయాలి

**తాండూర్, డిసెంబర్ 6 (ప్రభాత సమాచారం)**

ఈనెల 8వ తేదీన బెల్లంపల్లి పట్టణం లోని తాపీ సంఘ భవనంలో యుటిఎఫ్ మంచిర్యాల జిల్లా ఐదవ మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి దేవదాస్ తెలిపారు. ఈ మహాసభకు అతిథులుగా రాష్ట్ర కార్యదర్శులు వెంకట్ శాంతి కు మారి హాజరవుతరన్నారు. జిల్లాలోని సంఘం బా ధ్యులు, ఉపాధ్యాయులు సకాలంలో హాజరై విజయ వంతం చేయాలని కోరారు.